Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
## రాయలసీమ జిల్లాలు
శనివారం | 6 జూలై 2024 | పేజీలు 8

## అక్రమంగా బనాయించిన పోలీసు కేసులు ఎత్తివేయాలి



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** కడప నగరంలోని కృష్ణ సర్కిల్ లో ఉన్న యాకోబు సాహెబ్ మసీదు స్మశాన స్థలాన్ని కడప నగరపాలక సంస్థ రోడ్ల విస్తరణలో భాగంగా తూర్పు-పడమర 15 నుండి 2 అడుగుల పొడవుగా తీసుకోవాలని నిర్ణయించి స్మశానగూడను సమాధులను కూల్చే ప్రయత్నంలో భాగంగా తమ మత విశ్వాసాలకు భంగం కలిగిస్తున్నారని పలువురు తమ నిరసన తెలియజేశారు. అప్పటి డిప్యూటీ సీఎం అంజాద్భాషా మిగతా 2లో

## నేడు కలెక్టర్‌గా బాధ్యతల స్వీకరణలో తేటి శివశంకర్



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** వైయస్సార్ జిల్లా నూతన కలెక్టర్ గా లోతేటి శివశంకర్ శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లా అధికారిక సమాచారం మేరకు శనివారం ఉదయం 10.45 గంటలకు జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు లోతేటి శివశంకర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించనున్నారు.

## 9 మరియు 16వ తేదీలలో శ్రీవారి ఆలయంలో బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల సూర్య వాస్తవం:** తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 16న సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని జూలై 9వ తేదీన మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో జూలై 9 మరియు 16న బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ కారణంగా జూలై 8 మరియు 15వ తేదీల్లో సిఫారసు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరడమైనది.

# రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలి

**-మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులను అత్యధిక ప్రాధాన్యతతో విచారణ వేగవంతం చేయాలి**

**-అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే రిమాండ్ కు తరలించాలి**

**-గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా**

**- గంజాయి కేసుల్లో పరారీలో ఉన్న నేరస్థులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక టీముల ఏర్పాటు**

**-నేర సమీక్షా సమావేశంలో ఎస్.పి సిద్దార్థ్ కౌశల్**




**కడప బ్యూరో, సూర్య వాస్తవం :** మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అత్యధిక ప్రాధాన్యత తో వాటిని విచారించి అదృశ్యమైన వారి జాడ తెలుసుకుని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారుల ను ఆదేశించారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు మాట్లాడుతూ అదృశ్యమైన వారి ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేక టీమ్ లు రాష్ట్ర, దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి విచారించాలని ఆదేశించారు. గంజాయి నిర్మూలనకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక మేరకు పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కు పాదం మోపాలని ఎస్.పి ఆదేశించారు. గంజాయి కేసుల్లో పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, పరారీలో ఉన్న నేరస్థులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని ఆదేశించారు. ఎర్ర చందనం అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు. దొంగతనాల నిరోధానికి గస్తీ ముమ్మరం చేయాలని ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను అమలు చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) లోసారి సుధాకర్, జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## సంపూర్ణత అభియాన్‌ను సద్వినియోగం చేసుకోండి

**-జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ వారు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కింద వెనుకబడిన ప్రాంతాల్లో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైద్యం, వ్యవసాయం,స్వయం సహాయక సంఘాల అభివృద్ధి,మహిళ శిశువుల సంక్షేమం సంబంధిత 6 అంశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ నియోజకవర్గం పరిదిలోనే మద్దికెర మండలంలోని కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గత సంవత్సరం జనవరిలో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్,ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం తీసుకొని రావడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం అమలు చేసేందుకు గాను 500 వెనుకబడిన మండలాలను ఎన్నుకోవడం జరిగిందని అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 15 మండలాలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. 15 మండలాలలో కర్నూలు జిల్లా నుండి మద్దికేర, చిప్పగిరి, హొళగుంద మండలాలు ఎన్నిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. సంపూర్ణత మిగతా 2లో

## పేదల సొంతింటి కలను నెరవేర్చాలి

**-జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**

**అన్నమయ్య సూర్య వాస్తవం:** హౌసింగ్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పేదల సొంతింటి కలను నెరవేర్చాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మిగతా 2లో



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

శనివారం
6 జూలై 2024



## అస్వస్థతకు గురైన విద్యార్థినిలను పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

**ఖాజీపేట సూర్య వాస్తవం:** మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట.సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున మండల కేంద్రమైన ఖాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు కలుషిత నీరు తాగడంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యి అస్వస్థతకు గురై కడప పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినీలను ఖాజీపేట మండలం లోని టిడిపి నాయకులు పరామర్శించారు అనంతరం ఖాజీపేట మండలంలోని టిడిపి నాయకులు తెదేపా మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి.లక్ష్మిరెడ్డి తెదేపా నాయకులు రెడ్యం.వెంకట్రామి రెడ్డి మాజీ సర్పంచ్ జి.హరినాథ్ రెడ్డి నాగేష్ యాదవ్ అగ్రహారం శీను రమణయ్య టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె.గంగాధర్ పల్లె.గంగులయ్య మణికంత వారి చేతుల మీదుగా చికిత్స పొందుతున్న విద్యార్థినిలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని రిమ్స్ ఆసుపత్రిలోని డాక్టర్లను వారు కోరారు ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పర్సనల్ సెక్రటరిగా కడప ఆర్డీఓ



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓఎస్డీగా, పర్సనల్ సెక్రటరీగా కడప ఆర్డీఓ మధుసూదన్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. కడప ఆర్డీఓ మధుసూదన్ సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రికి ఓఎస్డీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పవన్ కళ్యాణ్ ను కలిసి ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఆర్డీఓ మధుసూదన్‌కు శుభాకాంక్షలు



**కడప సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం.పవన్ కళ్యాణ్ ఓఎస్డి పర్సనల్ సెక్రటరీ కడప ఆర్డీవో మధుసూదన్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కార్యదర్శి(ప్రోగ్రాం కమిటీ).సురేష్ బాబు ఉమ్మడి కడప జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ పత్తి విశ్వనాథ్(విస్సు).

## సమస్యలపై పురపాలకు కమీషనర్‌తో చర్చించిన జనసేన నాయకులు

**మైదుకూరు సూర్య వాస్తవం:** మున్సిపాలిటీ పరిధిలోని 19 ఇంక 7వ వార్డులలో నెలకొన్న సమస్యలపై పురపాలకు కమీషనర్ తో చర్చించి పరిష్కారం కోరడం జరిగింది.కార్యాలయానికి వెళ్లిన జనసేన నాయకులతో ఎంతో సావధానంగా మాట్లాడిన కమీషనర్ జనసేన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి రాజకీయ పంథను అభినందించారు.రాబోవు 5ఏళ్ళ కాలంలో మన ప్రియతమ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారి నాయకత్వంలో ఆయన సూచనలతో మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా తీసుకెళ్ల కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ భాగస్వామి అయిన జనసేన సహకారం ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో జనసేన 19వ వార్డు కౌన్సిలర్ వాదనపల్లి బాబు, నియోజకవర్గం సీనియర్ లీడర్ కృష్ణమూర్తి నాయకులు రామ గోవిందు, విశ్వేశ్వరయ్య పాల్గొన్నారు.



## అక్రమంగా బనాయించిన పోలీసు కేసులు ఎత్తివేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**ఒత్తిడి మేరకు వన్‌టౌన్ పోలీస్ వారు ఎఫ్ఐఆర్ నెంబర్ 445 /2023,446/2023,447/2023 లుగా అక్రమ కేసులు బనాయించారు. సదరు అక్రమ కేసులు ఎత్తివేయాలని" అఖిలపక్ష కమిటీ "ఆధ్వర్యంలో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అందుబాటులో లేనందున ఆమె భర్త మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు–శ్రీనివాసుల రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ..... మసీదులు, దర్గాలు, వక్ఫ్ బోర్డు భూములను ముస్లిం అయి కూడా అంజాద్బాషా ఆక్రమించడం, అక్రమ కేసులు పెట్టించటం అన్యాయమని ఈ విషయమై ప్రభుత్వంతో మాట్లాడి సదరు కేసులు ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, సీపీఐ జిల్లా కార్యదర్శి–గాలి చంద్ర, అఖిలపక్ష కమిటీ కన్వీనర్–సి ఆర్ వి ప్రసాద్, సంఘ సేవకులు– సలావుద్దీన్, బి ఎస్ పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి–గురప్ప, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి–కె సి బాదుల్లా, టిడిపి నాయకులు జిలాని భాష, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు–నాసిర్ హుస్సేన్ , నాసిర్ ఖాన్, లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు–దేవర కృష్ణ, మైనుద్దీన్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీనివాసుల రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరికావు.**

అక్రమ కేసుల విషయమై అర్జీ ఇవ్వటానికి వెళ్ళిన వారిని మీరు మాకు ఓటు వేశారా అని అడగటం సరికాదు ఎందుకంటే ఏ పార్టీకి సంబంధించిన వారు ఆ పార్టీకి ఓట్లు వేసి ఉంటారు. తమ వారి చేత వేయించి ఉంటారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి –ఎస్ఏ సత్తార్ మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశానని అన్నారు. అందుకు శ్రీనివాసుల రెడ్డి గారు అయితే కాంగ్రెస్ పార్టీ వారి దగ్గరే పని చేయించుకోండి అని వ్యాఖ్యానించడం సరికాదు. ప్రజా ప్రతినిధులు ఎవరు ఏ పార్టీకి ఓటు వేసిన సమయమనంతో ప్రజల పని మీద వచ్చిన వారిని వివిధ రాజకీయ పార్టీలు –ప్రజా సంఘాల వారితో ఏర్పడిన అఖిలపక్ష కమిటీ వారితో ఈ విధంగా వ్యాఖ్యానించడం సరికాదు దానిని మేము ఖండిస్తున్నామన్నారు.

## సంపూర్ణత అభియాన్‌ను సద్వినియోగం చేసుకోండి

**(మొదటి పేజీ తరువాయి)**అభియాన్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం మొదటి ఫేస్ లో నీతి ఆయోగ్ సంస్థ వారు గుర్తించిన 6 అంశాల్లో సెప్టెంబర్ 30 వ తేది నాటికి 100 శాతం పురోగతి సాధించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.సెప్టెంబర్ మాసంలోపు నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించినట్లైతే మిగిలిన 33 అంశాల్లో బ్లాక్ డెవలప్మెంట్ కి సంబంధించినటువంటి ఫండ్స్ తెచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖకి సంబంధించి 3 ఇండికేటర్లు,ఐసిడిఎస్ శాఖ కి సంబంధించి1ఇండికేటర్,వ్యవసాయ శాఖకి సంబంధించి 1 ఇండికేటర్,డి ఆర్‌డిఏకి సంబంధించి1ఇండికేటర్ మొత్తం 6 ఇండికే టర్లు (అంశాలు) ఉన్నాయన్నారు. వ్యవసాయ శాఖ మినహాయించి మిగిలిన అంశాల్లో ఇప్పటికే 80 శాతం పురోగతి సాధించామని, సెప్టెంబర్ 30 వ తేది నాటికి 100 శాతం పురోగతి సాధించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గర్భిణీ స్త్రీల యాంటినేటల్ రిజిస్ట్రేషన్‌లో 92 శాతం పురోగతి సాధించామని, సెప్టెంబర్ లోపు 100 శాతం రిజిస్ట్రేషన్ లు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ రిజిస్ట్రేషన్స్ మిస్ కాకుండా చూసుకోవాలన్నారు.డయాబెటిక్ స్క్రీనింగ్ కి సంబంధించి మండలంలో ఉన్న ప్రతి ఇంటికి కూడా వైద్య ఆరోగ్య శాఖ వారు వెళ్లి హైపర్ టెన్షన్ డయాబెటిస్ అంటే షుగర్ మరియు బిపి,టెస్ట్ లు అందరికీ కూడా స్క్రీన్ చేయడం జరుగుతుందన్నారు.ఎవ్వరికైనా సమస్య ఉంటే సంబంధిత వారికి మెడిసిన్స్ కూడా ఇస్తారన్నారు. కనుక దయచేసి మండలంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ చేయించుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.సప్లిమెంటరీ న్యూట్రిషన్ కి సంబంధించి గర్భిణీ మహిళలు ఎవ్వరైతే రిజిస్ట్రేషన్ చేసుకున్నారో సంబంధిత గర్భిణీ స్త్రీలకు ప్రతినెలా హిమోగ్లోబిన్ టెస్ట్ చేయడంతో పాటు విటమిన్ డెఫిషియన్సీ ఉన్నట్లయితే సప్లిమెంటరీ న్యూట్రిషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు.ఈ అంశాంలో ఇప్పటికే 100 శాతం పురోగతి సాధించామని,పురోగతి శాతం తగ్గకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖకి సంబంధించి సాయిల్ టెస్టింగ్ చేయడం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఏదైనా సలహాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు.సాయిల్‌లో ఎంతఎరువులు కలపాలి,నైట్రోజన్ నిష్పత్తి ఎంత ఉండాలని కనుకోవాలంటే సాయిల్ టెస్టింగ్ జరగాలన్నారు. సాయిల్ టెస్టింగ్ అంశంలో పురోగతి సాదించే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జడ్పిటిసి,ఎంపీపీ,ఇతర ప్రజాప్రతినిధిలు మద్దికేర మండలంలో కాలేజీ లేదనే విషయాన్ని తన దృష్టికి తీసుకొని వచ్చారని ఉన్నత అధికారులతో చర్చించి జూనియర్ కానీ డిగ్రీ కాలేజ్ గాని తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.పత్తికొండ శాసన సభ్యులు కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ అస్పిరేషనల్ బ్లాక్ (సంపూర్ణత అభియాన్) కార్యక్రమాల ద్వారా గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. వ్యవసాయానికి సంబంధించి భూసార పరీక్ష కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన భూసార పరీక్షలు నిర్వహించి లాభసాటి పంట పండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత డిఆర్డిఎ పిడి, వైద్య ఆరోగ్య శాఖ అదనపు డిఎమ్హెచ్ఓ, వ్యవసాయ శాఖ అధికారులు వారి శాఖల నుండి చేపట్టిన పురోగతి వివరాల గురించి వివరించారు.సంబంధిత అంశాల మీద ప్రజలకు అవగాహన కల్పించారు. పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, డిఆర్డిఎ పిడి సలీం భాష,జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి,మద్దికెర గ్రామ సర్పంచ్ సుహాసిని,ఎమ్ పిపి అనిత యాదవ్, జెడ్పిటిసి మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కలవారు రైతుకు సంబంధించిన డాక్యుమెంట్ అందజేయండి

### -బంగారుపాళ్యం మండల డిసిసి బ్యాంక్ మేనేజర్ గంగిరెడ్డి



**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** శుక్రవారం విలేకరుల సమావేశంలో డిసిసి బ్యాంక్ మేనేజర్ గంగిరెడ్డి, సొసైటీ సీఈవో ఎస్. కే.రామమూర్తి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం చేపట్టిన సహకార సంఘముల కంప్యూటరి కరణంలో భాగంలో సంఘము నందు సభ్యత్వం (ఓటుహక్కు) కలిగిన ప్రతియొక్క రైతులు తమయొక్క పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ , పాన్ కార్డ్ , 2ఫోటోలు సంఘ కార్యాల యంలో అంద చేయవలసిందిగా తెలిపారు. పైన తెలిపిన వివరాలు అందచేయలేని పక్షంలో సభ్యత్వం ను రద్దు చేయబడునని బ్యాంకు మేనేజర్ గంగిరెడ్డి,సీఈవో ఎస్.కే రామమూర్తి తెలిపారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చాలి

**(మొదటి పేజీ తరువాయి)** పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు గృహ నిర్మాణ సంస్థ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిరుపేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయడంతో పాటు నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే దిశలో హౌసింగ్ అధికారులు పనిచేయాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఏర్పడి 46 సంవత్సరములు పూర్తయి రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్ డే ను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. గృహ నిర్మాణ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు సాధించిన ప్రగతిని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో ప్రస్తుతము ప్రభుత్వము కేటాయించిన 100 రోజుల లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లాలో పనిచేయుచున్న హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు. రాబోయే రోజులలో గృహ నిర్మాణ సంస్థ మరింత ప్రగతిని సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా హౌసింగ్ అధికారులు, సిబ్బంది కేక్ కట్ చేసి జాయింట్ కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, హౌసింగ్ డిఈలు, ఏఈ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యథేచ్ఛగా మట్టి గ్రావెల్ అక్రమ రవాణా



**ఖాజీపేట సూర్య వాస్తవం:** ఖాజీపేట మండల పరిధిలో చాలా కాలంగా మట్టి, గ్రావెల్ అక్రమ రవాణా దందా కొనసాగుతోంది. మండలానికి చెందిన కొందరు నాయకులు ముఠాగా ఏర్పడి ఈ అక్రమ రవాణా దందాను కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో అధికారులు సైతం అక్రమ రవాణా ను చూసి చూడనట్లు వ్యవహరించారు.కానీ ఇప్పుడు ప్రభుత్వం మారిన అక్రమార్కుల తీరులో ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. గత రాత్రి అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న నాలుగు టిప్పర్లు స్టేషన్ కు తరలింపు అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తారో, కఠిన చర్యలు తీసుకుని మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేస్తారో వేచి చూడాలని ప్రజలు అంటున్నారు.

## రేపు కడపకు రానున్న మాజీ సీఎం వైఎస్ జగన్



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రేపు కడప జిల్లా పర్యటనకు రానున్నారు. అనంతరం 8వ తేదీన తన తండ్రి దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఇడుపులపాయలోని ఆయన సమాధి వద్ద నివాళులర్పించేందుకు ఆయన రేపు సాయంత్రం కడప రానున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి విమానం ద్వారా కడపకు చేరుకొని రోడ్డు మార్గాన ఇడుపులపాయ వెళ్తారని కడప మేయర్, జిల్లా వైసీపీ అధ్యక్షుడు సురేశ్ బాబు తెలిపారు.

## రాజంపేట సబ్ జైలులో నెల్లూరు రేంజ్ జైలు శాఖా డి.ఐ.జి విచారణ




**రాజంపేటడివిజన్ ప్రతి నిది సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా: రాజంపేట సబ్ జైలు లో ఖైదీగా ఉన్న బాషా అనే వ్యక్తి గురువారం గోడ దుకి పరారు కావడం జరిగింది ఇతను గత ఏడాది నవంబర్ నుంచి హత్య కేసులో రిమాండులో ఉన్న రైల్వే కోడూరు కు చెందిన భాషా.గా గుర్తించారు గురువారం ఖైదీలను జైలు గది నుంచి బయటకు వంట చేయడానికి వదిలగా అదే సమయంలో దుప్పటిని తాడుగా చేసుకుని బాషా అనే వ్యక్తి గోడ దూకి పరార్.అయ్యాడు ఈ విషయం తెలుసుకున్న జైలర్ మల్లా రెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.చేయడం జరిగింది జైలు నుంచి ఖైదీ తప్పించుకోవడంపై శాఖ పరమైన విచారణ జరిపిన అధికారులు విధుల్లో ఉన్న వార్డెన్ ను సస్పెండ్ చేసినట్లు సమాచారం.జైలర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మద్దయ్యచారి తెలిపారు.

## ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిల కలయిక గుండ్రేవుల, సిద్దేశ్వరం అలుగు నిర్మాణానికి నాంది పలకాలి

### -రాయలసీమ రవికుమార్. రాష్ట్ర అధ్యక్షులు, ఆర్వీపీఎస్.

**కర్నూలు ప్రతినిధి, (సూర్య వాస్తవం)**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల మధ్య రేపు జరగబోయే భేటీతో ఇరు రాష్ట్రాల నీటి సమస్యలు పరిష్కరమై రాయలసీమ ప్రజల ఆకాంక్షలైన గుండ్రేవుల ప్రాజెక్టు,సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలకు అంకురార్పణ జరగాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్, రాయలసీమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న కోరారు. నగరంలోని స్థానిక ఆర్వీపీఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రేపు జరగబోయే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రవహించే కృష్ణ, తుంగభద్ర నదులపై రాయలసీమ-తెలంగాణ మధ్య నిర్మించాల్సిన గుండ్రేవుల ప్రాజెక్టు, సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలకు పరిష్కారం చూపాలని, రెండు రాష్ట్రాలు ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారించుకుని ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర,కర్ణాటక జల దోపిడీని ఐక్యతతో అరికట్టాలని అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ రాయలసీమ,తెలంగాణ ప్రజల ఆకాంక్షలు గుండ్రేవుల,సిద్దేశ్వరం అలుగు, తెలంగాణ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయి నిర్మాణాలు జరిగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలోనుండి కూడా చెబుతున్నట్టుగానే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి ముఖ్యమంత్రుల భేటీ వేదకవుతుందని రాయలసీమ ప్రజానికం ఆశాభావంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న,రాయలసీమ విద్యార్థి పోరాట సమితి కర్నూలు జిల్లా అధ్యక్షులు పీ.అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## ఒక క్రిమినల్‌ను వెనుక వేసుకొని రావడం ఏంటి జగన్మోహన్ రెడ్డి

### -కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి. మునిశేఖర్ రెడ్డి



**మైదుకూరు సూర్య వాస్తవం:** ఒక క్రిమినల్ ను వెనుక వేసుకొని రావడం ఏంటి జగన్మోహన్ రెడ్డికడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి. మునిశేఖర్ రెడ్డి చాపాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక పార్టీని నడిపే వ్యక్తి అందరికీ ఆదర్శంగా ఉండాలి కానీ ,జగన్మోహన్ రెడ్డి తీరు విరుద్ధంగా ఉంది. పోలింగ్ బూత్ లోకి వెళ్లి ఈవీఎం బాక్సును ధ్వంసం చేసి మాచర్లలో ఎన్నో అరాచకాలు చేసి చంద్రయ్య లాంటి వారిని హత్యలకు కారకుడైన ఒక నేరస్తుడిని జగన్ రెడ్డి వెనుక వేసుకు రావడం సిగ్గుచేటుఏ నాయకుడైనా ప్రజల నమ్మకాన్ని నిలుపుకోవాలని చూస్తారు. జగన్ తీరు చూస్తుంటే అర్థం అవ్వట్లేదు. మోసపూరిత హామీలతో గెలిచాడు అని సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. గడిచిన ఐదేళ్లలో ప్రజలను మోసం చేసింది ఎవరైంది తెలియదా జగన్ రెడ్డి గత ఐదేళ్లలో నిత్యవసర సరుకులు పెంచి పేద ప్రజల కడుపు కొట్టలేదాకల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీయలేదాప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగులను మోసం చేయలేదా రివర్స్ పి ఆర్ సి తో ఉద్యోగులను మోసం చేయలేదా నిన్ను నమ్మి ఓట్లు వేసిన ఎస్సి, ఎస్టీ ప్రాణాలు తీయలేదా. పేదలకు కడుపునిండా అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను మూసివేశావు. ఇలా నీ ఐదేళ్ల పరిపాలనలో ప్రజలను హింసించి దౌర్జన్య పాలన చేసినందువలనే కదా జగన్మోహన్ రెడ్డి నీకు ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లు ఇచ్చారు. ఇకనైనా నీ బుద్ధి మార్చుకొని ప్రజలకు ఉపయోగపడే సలహాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ప్రజలకు మేలు చేసేలా నడుచుకోవాలని కోరుతున్నాను అని తెలిపారు.

## ఉమ్మడి ప్రభుత్వంలోనైనా మార్కెట్ యార్డ్ అభివృద్ధి లోకి వచ్చేనా?

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)** రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రభుత్వాలు మారిపోతున్న కోడూరు మార్కెట్ కమిటీ అభివృద్ధికి దూరంగానే ఉందని చెప్పవచ్చు. ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ఎమ్మెల్యే గుంటి వెంకటేశ్వర ప్రసాద్ నిధులను తెప్పించి మార్కెట్ కమిటీని చక్కటి వసతులతో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అయితే అప్పటినుండి మార్కెట్ కమిటీని అభివృద్ధిలో మరిచి మరవనట్టుగా పాలన ట్టుగా పాలన కొనసాగిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా మొదటి నుండి తెలుగుదేశం పార్టీ పాలనలో కోడూరు మార్కెట్ యార్డ్ ఒకింత మెరుగగా పరిపాలన సాగిందని చెప్పవచ్చు. అదేవిధంగా ఇటీవల పరిపాలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ లు దానిని అభివృద్ధి చేయడానికి నిధులు కొరకో మరి అభివృద్ధి చేయలేకనో ఏదో ఒక సాకుతో మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండింది. అప్పటి పరిస్థితులు ఎలా ఉన్నా అభివృద్ధికి మార్కెట్ కమిటీ నోచుకోలేదని ఆరోపణలు మెండుగా ఉన్నాయి. అదేవిధంగా నూతనంగా ఎంపిక కాబడిన ఉమ్మడి ప్రభుత్వం రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ పై దృష్టి సారిస్తే మరింత అభివృద్ధి సాధించవచ్చు అని స్థానిక రైతులు పేర్కొంటున్నారు. పూర్తిగా మార్కెట్ కమిటీ పై దృష్టి ఉంచి రైతులను మరింత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మార్కెట్ కమిటీ పట్ల అధికారం ఉన్న రాజకీయ నాయకులు చొరవ చూపితే రైల్వేకోడూరు మార్కెట్ కమిటీ దశా దిశా మారిపోయే పరిస్థితులు మెండుగా ఉన్నాయి. ముఖ్యంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రైల్వేకోడూరు ఎమ్మెల్యే, కోడూరు మార్కెట్ యార్డ్ పై దృష్టి కేంద్రీకరించాలని రైతులు కోరుతున్నారు.

## స్వార్థపరులు చేతిలో రహదారి

**పామిడి సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు మెరుగైన.వైద్యం చేయాలని ఉద్దేశంతో 24 గంటలు వైద్యం చేయాలనే నిబంధనకు అనుగుణంగా డాక్టర్ నడుచుకుంటూ ఉంటే కొంతమంది పామిడి పట్టణంలో ఉన్నటువంటి స్వార్థపరులు ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కోసం వెళితే అక్కడ కొంతమంది వ్యాపారస్తులు రహదారిపైనే తోపుడు బండ్లు ఆటోలు రోడ్డుకు అడ్డంగా పెట్టి వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఎవరైనా పాదాచారులు రోడ్డు అడ్డంగా ఉన్నారని అడిగితే ఎవరు మమ్మల్ని అడగడానికి ఈ సంవత్సరాల నుంచి ఇక్కడే ఉన్నాం ఇప్పుడు జరిగేది మాదే మేము ఎవరి మాట వినవు ప్రాణాల పోతే మాకేమి మాకు కావాల్సింది మా వ్యాపారాలు చేసుకునే వారు యదేచ్ఛంగా చెప్పడం గమనార్హం తంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఈ రహదారి కోసం కోర్టుకు వెళ్లారు.. దీన్ని గమనించి చాలామంది వ్యాపారస్తులు కూడా ఆ అధికారులకు మద్దతు తెలిపారు. ఇప్పుడు మరలా రోడ్డుకు అడ్డంగా పెట్టుకుని వ్యాపారాలు



చేసుకుంటామని చెబుతున్నారు.. ఇలాంటి వారిపై ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చర్యలు తీసుకొని దానికి అడ్డంపెట్టిన. వారిపై చర్యలు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## సభాపతితో ఎమ్మెల్యేల క్వార్టర్స్‌ను పరిశీలించిన రైల్వేకోడూరు ఎమ్మెల్యే

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి అయ్యన్న పాత్రుడు తో కలిసి శుక్రవారం ఉమ్మడి ఎమ్మెల్యేలతో సహా, రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్ అసెంబ్లీ లో రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం సభాపతి తో కలిసి శాసనసభ్యుల క్వార్టర్స్ ను పరిశీలించారు.శాసన సభ్యులకు అనుకూలంగా ఉండేటట్లు చూసుకోవాలని అందరూ ఎమ్మెల్యేలకు సభాపతి అయ్యన్నపాత్రుడు సూచించారని రైల్వే కోడూరు ఉమ్మడి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల శాసనసభ్యులు అందరూ పాల్గొన్నారు.



## కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**తవణంపల్లి సూర్య వాస్తవం:**తవణంపల్లి మండలంలో వాహనదారులకు జూలై-1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలపై ఎస్సై అనిల్ కుమార్ అవగాహన కల్పించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు డ్రైవ్ చేయడం, రాష్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే విధించే జరిమానాలపై అవగాహన కల్పించారు. భారీ వాహనాలకు నిబంధనల ప్రకారం ఉండవలసిన పత్రాలు లేకుంటే ఎంత జరిమానా విధిస్తారు, అన్న అంశాలను వివరించారు.

## 6 మందికి రూ.1400 జరిమానా

**చిత్తూరు సూర్య వాస్తవం:**బహిరంగ ప్రదేశాలలో నిషేధిత పదార్థాలు వాడితే జరిమానా తప్పదని చిత్తూరు 2 టౌన్ ఎస్ఐ ప్రసాద్ హెచ్చరించారు. పలమనేరు రోడ్డులో పలు టీ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిగరెట్టు వినియోగిస్తున్న ఖాతాదారులు 5 మందికి రూ.200 చొప్పున రూ.1000, దుకాణదారునికి రూ.400 జరిమానా విధించారు. హాన్స్, గుట్కా, సిగరెట్, పాన్పరాగ్, సిగరెట్, పొగాకు వాడితే జరిమానా తప్పదన్నారు.


పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్,
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పేవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
Interlocking Pavers
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
ఇట్లు మీ....
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES

# వైఎస్ఆర్ సిపి కార్యకర్తను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**సంబేపల్లె సూర్యవాస్తవం :** సంబేపల్లె మండలం రౌతుకుంట గ్రామం దిన్నెమీదపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త షామీర్ ఇటీవల టిడిపి వారి దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి పొందుచున్నారు. శుక్రవారం దిన్నెమీదపల్లె కు మాజీ డీసీఎం ఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డితో కలసి వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి వెళ్లి గాయపడిన కార్యకర్త షామీర్ ను పరామర్శించారు. దాడిజరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలుకు తోడుగాఉంటామనిశ్రీకాంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా నూర్ అహమ్మద్, ఎంపిటీసీ భద్రయ్య, మాజీ సర్పంచ్ బయన్న, వైఎస్ఆర్ సిపి నాయకులు వంగిమల్ల వేణుగోపాల్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, జయరామి రెడ్డి, యర్రమ రెడ్డి,మహాదేవ రెడ్డి, అలీ, రంగారెడ్డి, అమరనాధ రెడ్డి,వెంకటేశ్వర్లు,అల్తాఫ్,ఆదెయ్యఈశ్వర్‌రెడ్డి,కృష్ణారెడ్డి,రాజారెడ్డి,పెద్ద అయ్యవారయ్య,చిన్న అయ్యవారయ్య, నూగూరి వలీ, ఖాదర్ బాష పాల్గొన్నారు.

# ఎరువులు, పురుగు మందుల దుకాణాలు తనిఖీ



**దువ్వూరు, సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన దువ్వూరులోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేసి రెండు దుకాణాలలో తాత్కాలికంగా సరైన పత్రాలు లేని బయోమందులను నిలుపుదల చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులో పలు ఎరువుల, పురుగుమందుల దుకాణాలను వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భూసార పరీక్ష తిరుపతి కేంద్రం విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎదురు భాష మైదుకూరు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణమూర్తి ఒక బృందంగా ఏర్పడి మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ప్రయివేటు ట్రేడర్స్ లో సరైన పత్రాలు లేని బయో పురుగుమందులను 4,610 రూపాయల విలువ గల బయోమందులను, మరో దుకాణంలో 73,495 రూపాయలు విలువగల బయో పురుగుల మందులను తాత్కాలికంగా అమ్ముటకు నిలుపుదల చేసినట్లు ఏడిఏ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సరైన పత్రాలు ఉంచుకొని రైతులకు విక్రయించాలన్నారు. పురుగుమందులను ఎరువులను విక్రయించినట్లు అయితే వాటిని సిజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రైతులకు అందుబాటులో అన్ని ఎరువులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరులో వైసీపీకి భారీ షాక్



**చిత్తూరు సూర్య వాస్తవం:** చిత్తూరు నగరంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. నగర మేయర్ ఆముద, డిప్యూటీ మేయర్ రాజేశ్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు శుక్రవారం టీడీపీ చేరారు. స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ నుంచి 46 మంది, టీడీపీ నుంచి ముగ్గురు, ఇండిపెండెంట్గా ఒకరు గెలిచారు. ప్రస్తుత చేరికలతో సంఖ్యా బలం మారుతోందిఅన్నారు.

# కలెక్టర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కే. ఈ శ్యాంబాబు

**పత్తికొండ టౌన్ ( సూర్య వాస్తవం):** ర్నూలు జిల్లా కలెక్టర్ నియమితులై మొదటిసారి పత్తికొండ నియోజకవర్గ మండలమైన మద్దికేర లోని కెవిఆర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సంపూర్ణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన రంజిత్ భాష కు పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాం బాబు పుష్పగుచ్ఛాన్ని అందించి ఘన స్వాగతం పలికారు. మద్దికేరలో ఏర్పాటుచేసిన సంపూర్ణ అభియాన్ కార్యక్రమంలోపాల్గొనడానికి విచ్చేసిన ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ధనుంజయ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



కలెక్టర్ రంజిత్‌భాషకు పుష్పగుచ్ఛం అందించే స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే కే.ఈ శ్యాం బాబు

# చిన్న గురువలూరు వసతి గృహం తనిఖీ




**మైదుకూరు సూర్యవాస్తవం :** మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్రైడే డ్రైడే, డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమం ప్రొద్దుటూరు సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో జరిగింది. అలాగే నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో చిన్న గురవలూరు సచివాలయం పరిధిలో బీసీ బాయ్స్ వసతి గృహంలో నీటి ట్యాంక్స్, బాత్ రూమ్స్, టాయిలెట్స్, వంటగది, హాస్టల్ విద్యార్థులకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన, అలాగే ర్యాలీ నిర్వహించారు. స్టాఫ్ డయేరియా కార్యక్ర మంను నిర్వహించిన వైద్య సిబ్బంది. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, తాగునీరు ను గురించి వివరాలు తెలిపారు. వాటర్ ట్యాంక్‌ను,వంట సామాగ్రిని శుభ్రంగా కడగాలని నీటి ట్యాంక్ పైన మూతలు ఉండాలని, డయేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలువివరించారు,జ్వరాలు,విరేచనాలు వాం తులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య,సూపర్‌వైజర్స్‌సరస్వతీ, బాబురెడ్డి,హాస్టల్‌వెల్ఫేర్‌అధికారినాగకు మార్, యుడిసిలోకేష్, యంఎల్ హెచ్ పి శివమ్మ,ఏ యన్‌యం రమీజా,ఆశాకార్యకర్తలువెంకట సుబ్బ మ్మ, గంగాదేవి,హాస్టల్‌సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు

# లైంగిక వేధింపుల కేసులో కోడుమూరు మాజీ ఎమ్మెల్యే అరెస్ట్ : 15 రోజులు రిమాండ్



**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి ( సూర్య వాస్తవం):** యువతిపై లైంగిక వేధింపుల కేసులో వైసీపీకి చెందిన కోడుమూరు మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌ను కర్నూలు పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఆయన ఓ యువతిని లైంగికంగా సహకరించాలని బలవంతం చేసినట్టుగా ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీంతో పాటు ఆ యువతి ఇటీవలే పోలీసులను ఆశ్రయించి మూడేళ్లుగా సుధాకర్ తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో తాను భయపడి అప్పట్లో ఫిర్యాదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేసింది. మైనర్‌గా ఉన్నప్పటి నుంచి తనను వేధిస్తున్నాడని, ఇప్పుడు మేజర్ కావడంతో ధైర్యంగా ముందుకు వచ్చినట్టు ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ నేపథ్యంలో సుధాకర్‌ను ఉదయమే కర్నూలు టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా న్యాయాధికారి ఎదుట హాజరుపరచగా 15 రోజుల పాటు రిమాండ్ విధించారు. అనంతరం పోలీసులు ఆయన్ను కర్నూలు శివారులోని పంచలింగాలలోని జిల్లా జైలుకు తరలించారు



# స్వచ్ఛంద పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్, చైర్పర్సన్

**గుత్తి ప్రతినిధి ( సూర్య వాస్తవం):** పట్టణం మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం శానిటరీ ఇన్స్ పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న యం.రంగయ్య స్వచ్ఛంద పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్‌కమీషనర్‌జి.శ్రీనివాసులు,చైర్‌పర్సన్‌వన్నూర్‌బీ , వైస్‌చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి ,కౌన్సిలర్ ఫరూక్ ,కో ఆప్షన్ మెంబర్ మొయి నుద్దీన్ ,వై.సిపి జిల్లా నాయకులు గురుప్రసాద్ యాదవ్, వివిధ మునిసిపాలిటీ అధికారులు, సిబ్బంది, రిటైర్డ్ మునిసిపల్ మేనేజర్ మురళీధర్,మేనేజర్ వెంకటరెడ్డి, టి.పి.యస్ మహబూబ్ జాన్ సచివాలయ క్లర్క్ ఇమామ్ హుసేన్ , ఆర్.ఐ లు షేక్షావలి, సి.కే రామాంజనేయులు, అకౌంటట్లు పల్లవి, పర్వీన్, మండల సర్వేయర్ పుట్టరాజు, సీనియర్ అసిస్టెంట్లు సంజీవరాయుడు, చంద్రకళ, రాజగోపాల్, సతీష్ కుమార్, రాజేష్ కుమార్, పర్వీన్ ఖానమ్, బిల్ కలెక్టర్ చంద్రశేఖర్,హెల్త్‌ఇన్‌ఛార్జ్‌శానిటరీఇన్స్‌పెక్టర్ నెట్టికల్లు, జూనియర్ అసిస్టెంట్లు సుధాకర్, రామరాజలక్ష్మి, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఇన్స్ పెక్టర్ అప్పస్వామి, మెప్మా టి.యం.సి కెరెన్, సి.ఓ లు సుమనదుర్గ, సురేఖ, డి.పి.ఓ నరేష్, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ వర్కర్స్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి సహకార సంఘాలు పునాది లాంటివి

## సహకార సంఘాల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి - జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



**అన్నమయ్య సూర్య వాస్తవం :** మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి సహకార సంఘాలు పునాది లాంటివని జిల్లాలో సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 6న 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని... శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అధికారులతో కలిసి అంతర్జాతీయ సహకార దినోత్సవం ప్రచార గోడపత్రికలను జేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఈ నెల 6న జిల్లాలో ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "సర్వ మానవాళి ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో సహకార సం ఘాలు" అనే నినాదంతో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని జరుపుతున్నట్లు పేర్కొన్నారు. 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అమలుచేయడానికిచర్యలను వేగవం తం చేయడం, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో ప్రస్తుత చారిత్రక సహ కారాన్ని ప్రదర్శిం చడానికి సహకార సంస్థలకుఅవకాశం ఉందన్నారు. సమాజంలో సామాజిక, ఆర్థిక పర్యా వరణ ప్రభావాన్ని సృష్టిం చి సామర్థ్యాన్ని పెంపొం దించడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళ్లాలని జేసి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గురుప్రకాష్ రావు, జిఎస్డబ్ల్యూ ఎస్ అధికారిలక్ష్మీపతి,ప్రొద్దుటూరుసిటిసిప్రిన్సిపల్ శ్రీనివాసరావు,సహకారశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పారా అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయిలో తిరుమల ఎంపిక

అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు..



**గుత్తి ప్రతినిధి సూర్యవాస్తవం :** మండల కేంద్రంలో పట్టు కేశవ పిలై జెడ్పిపి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వెంకటేశు , శ్వేత సంతానం వికలాంగుల విద్యార్థి నగదాని తిరుమల పారా అథ్లెటిక్ ఆటల పోటీలో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యాడు. అనంతరం ఈ నెల 16న బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి పారా అథ్లెటిక్ పాల్గొనున్నారు. అదేవిధంగా భవిత సర్వ శిక్ష అభియాన్ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పారా అథ్లెటిక్స్ స్పోర్ట్స్ లో జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జావిలింగ్ త్రో, డిస్క్ త్రో, షార్ట్ పుట్ విజేత మాట్లాడుతూ తిరుమల వారి తల్లిదండ్రులు, భవిత సర్వశిక్షా అభియాన్ కేంద్రం వద్ద ఉపాధ్యాయులు భూలక్ష్మి, జ్యోతి మాట్లాడుతూ వికలాంగుల పిల్లలను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీయవలసిన బాధ్యత ఉపాధ్యాయులది మరియు తల్లిదండ్రులదని తెలిపారు అదేవిధంగా నిదియాదేవి, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కో -ఆర్డినేటర్ షామా విద్యార్థి తిరుమలకు కృతజ్ఞతలు తెలిపారు.



## అగస్త్యేశ్వర స్వామికి భస్మార్చన



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ఆరుద్ర నక్షత్రం మరియు అమావాస్య కలసి వచ్చిన సందర్భంగా ప్రాతః కాలము నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హెూమాలు, సాయంత్రం భస్మార్చాన, భస్మహారతి కార్యక్రమములు ఆలయ ఈవో అండ్ అసిస్టెంట్ కమిషనర్ శంకర బాలాజీ, చైర్మన్ కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో నిర్వహించారు.

## బిజెవైఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీ కృష్ణని కలిసిన కురుగుంట మనోహర్

**అనంతపురం క్రైం సూర్య వాస్తవం :** కురుగుంట మనోహర్ సిపిఐ పార్టీకి రాజీనామా చేసిన అనంతరం భారతీయ జనతా పార్టీ అనుబంధమైన బీజేవైఎంలో చేరిక పై మిట్ట వంశీకృష్ణ ను మంగళగిరిలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ చేరిక పై చర్చించారు. ఆయన కూడా వారు సానుకూలంగా స్పందించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందనీ మోడీ సారధ్యంలో మనమంతా కలిసి పనిచేద్దాంఅని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మనోహర్, శ్రీసత్యసాయి బిజెవైఎం జిల్లా కార్యదర్శి బిల్లు కుళ్లాయప్ప యాదవ్ తదిరులు పాల్గొన్నారు



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన పోరాటం చేయాలి

నగరంలోనీ పలువురు విద్యార్థులు ఏఐఎస్ఎఫ్‌లో చేరిక ➤ నగరంలో ఏఐఎస్ఎఫ్ బలోపేతం కోసం విద్యార్థులు కృషి చేయాలి

నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పౌరులుగా ఎదగాలి ➤ ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు బి రమణ



**అనంతపురం క్రైం సూర్య వాస్తవం :** ఏఐఎస్ఎఫ్ అనంతపురంనగర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అనంతపురం నగరంలో విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ నగర్ అధ్యక్షులు మంజునాథ్ అధ్యక్షతనా ముఖ్య ఆహ్వానితులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు బి రమణ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయి స్వామి ,నగర కార్యదర్శి ఉమా మహేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు వంశీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు రమణా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య కుల్లాయి స్వామి మాట్లాడుతూ దేశ స్వతంత్రం పోరాటంలో పాల్గొన్న మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని విద్యార్థులకు తెలియజేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుల చేసిన పోరాట ఫలితంగానే నేడు విశాఖ ఉక్కు పరిశ్రమ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతుం దని తెలిపారు. అనంతపురం జిల్లాలో యూటీజింగ్ రాగి ఇంకో వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన ఘనత ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులకు ఉందన్నారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బిసి గురుకుల కస్తూర్బా వసతు గృహాలు నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించిన ఘనత ఏఐఎస్ఎఫ్‌కి ఉందని తెలియజేశారు. రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల డిగ్రీ ఏర్పాటు చేస్తే నాలుగు సంవత్సరాల డిగ్రీ రద్దుకై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేసి మూడు సంవత్సరాల డిగ్రీ కొనసాగించాలని ఉద్యమం చేసిన ఘనత ఏఐఎస్ఎఫ్ ఉందన్నారు. కేజీ నుంచి పేజీ స్థాయి వరకు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం నిత్యం పోరాడుతున్నటువంటి సంఘం ఏదైనా ఉందంటే అది కేవలం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎస్ఎఫ్ మాత్రమే అని తెలియజేశారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానపైన పోరాటాలు నిర్వహించడానికి విద్యార్థుల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. నూతనంగా ఏఐఎస్ఎఫ్‌లోకి జాయిన్ అయిన విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ కండువాలు వేసి ఆహ్వానించారు అనంతరం నగరంలో ఎఐఎస్ఎఫ్ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ఉమామహేష్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర నాయకులు హర్ష ఆనంద్ రారాజు పవన్ ప్రసన్న ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# జగన్ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

➤ టిడిపిపై నిందారోపణలు మానుకోవాలి ➤ కక్ష సాధింపు రాజకీయాలు వైసీపీకే చెల్లుతాయి

➤ దమ్ముంటే అసెంబ్లీలో అడుగుపెట్టి గళం వినిపించు ➤ మీడియా సమావేశంలో జగన్ రెడ్డి పై నిప్పులు చెరిగిన మేడా బాబు



**రాజంపేట సూర్యవాస్తవం :** తెలుగుదేశం పార్టీపైన, రాష్ట్రముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పైన అసత్య నిందారోపణలు మాను కోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి (బాబు) తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు కక్ష సాధింపు చర్య అని ఊదరగొడుతున్న వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన అనుచరులపై శుక్రవారం జాతీయ రహదారి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మేడా బాబు జగన్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. కక్ష సాధింపు రాజకీయాలు వైసీపీకి చెల్లుతాయని, నాటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడును ఆరు పదులు దాటిన వయసులోనూ కక్షపూరితంగా అరెస్టు చేసి 90 రోజులు పాటు జైలులో ఉంచిన జగన్మోహన్ రెడ్డి నేడు నీతులు వల్లించడం సరికాదన్నారు. కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, చింతకాయల అయ్యన్నపాత్రుడు వంటి అనేకమంది నీతి, నిజాయితీ గలిగిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను జగన్మోహన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేసి వారిని ఆర్థికంగానూ, రాజకీయంగాను దెబ్బతీసేందుకు సకల ప్రయత్నాలు చేసి అధికార దుర్వినియోగం చేశారని ఆరోపించారు. రూ 13 లక్షల కోట్లు అప్పు తెచ్చి సంక్షేమం పేరుతో కేవలం రెండు లక్షల కోట్లు మాత్రమే రాష్ట్రంలో ఖర్చు చేసి మిగిలిన మొత్తాన్ని జగన్ రెడ్డి స్వాహా చేశారని ఆరోపించారు. వైసిపి హయాంలోని ఐదు సంవత్సరాలలో ఏపీఎండిసి లో రూ 2500 కోట్లు అవినీతి జరిగిందని, జగన్ రెడ్డి సామంత రాజు తో పాటు ఏపీఎండిసి డైరెక్టర్ వెంకట్ రెడ్డి కలిసి ఏ గ్రేడు ఖనిజాన్ని సీ గ్రేడుగా చూపించి విదేశాలకు విక్రయించి వేలకోట్లు దండుకున్నారని, ప్రకృతి సంపద అయిన ఇసుక, మట్టిని సైతం అమ్ముకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలకు తెగబడి నేడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని విమర్శించడం గబ్బిలాలు వేదమంత్రాలు వల్లించినట్లేనని అన్నారు. ఇటీవల రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత సెక్యూరిటీ కోరడంపై జగన్ రెడ్డి లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో కనీసం ఐదు ఓట్లు రాని వారికి కూడా గన్మెన్లు ఏర్పాటుచేసిన వైనం మరిచిపో యారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్యానికి ప్రతీక అని, జగన్మోహన్ రెడ్డి తెలుగు దేశం పార్టీపై బురదజల్లే ప్రయత్నం మానుకొని రోషమున్న కడప రెడ్డి అయితే అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రజల సమస్యలపై గళమెత్తాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంకాయ గారి వెంకట నరసయ్య , చింతకాయ పల్లి ఎంపీటీసీ పెంచలయ్య, ధనుంజయ నాయుడు,చింతగింజలు సుబ్రహ్మణ్యం, పలుకూరి దత్తాత్రేయులు, తెలుగు మహిళ జిల్లా ఉపాధ్యక్షులు వాణి, కుంపిణీపురం నాయకులు చంద్ర, చందా సుబ్రహ్మణ్యం, ఇటుకల రమణ, ఎల్లంరాజుపల్లి శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో పారిశుధ్యం మెరుగుపరచాలి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పట్టణంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పారిశుధ్యం మెరుగుపరచాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందిం చాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రొద్దుటూరు పట్టణమే కాక యర్రగుంట్ల, ముద్దనూరు, పులివెందుల, ఆళ్లగడ్డ నుండి కూడా వైద్య చికిత్స కోసం వస్తారని, వారికి మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. పారిశుధ్యం మెరుగుపరచాలని ఆదేశించారు. మందుల కొరత లేకపోవడం పై సంతోషం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది కొరత పై వైద్య శాఖామంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే పరిష్కరిస్తామని వివరించారు. అనంతరం వార్డులలో రోగులకు మంచి వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో ప్రజలకు ఎలాంటి వైద్య సేవలు అందుతున్నాయి, ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్ సక్రమంగా పనిచేస్తున్నాయా, డయాలసిస్ పేషెంట్లను సరిగా చూసుకుంటున్నారా అని డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పురిటి పిల్లల వార్డుల్లో ఎలాంటి సౌకర్యాలు అందుతున్నాయని, మెరుగైన సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు ఆస్పత్రిలో అవసరమైన అధునాత పరికరాలైన వచె చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెండెంట్ ఆనంద బాబు, వైద్యులు, నర్సులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

### అడిషనల్ పీడీ నాగరత్నమ్మ – డిఆర్‌డిఎపిడి ఆనంద్ నాయక్




**దువ్వూరు, సూర్య వాస్తవం :** మండలంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సంఖ్యను పూర్తి స్థాయిలో పెంచాలని అలాగే కూలీలకు కచ్చితంగా పనులు కల్పించాలని అడిషనల్ పిడి నాగరత్నమ్మ డి ఆర్ డి ఎ పి డి ఆనంద్‌నాయక్‌లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణ యందు ఉపాధి సోషల్ ఆడిట్ బహిరంగ సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న అడిషనల్ పిడి నాగరత్నమ్మ డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్ లు మాట్లాడుతూ ప్రతి కూలీకి పని కల్పించాలని కూలీల కు కచ్చితంగా 300 రూపాయలు కూలి పడేటట్లు, పని చూపించాలని వారు ఉపాధి అధికారులకు ఆదేశించారు. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జరిగిన పనులను మండలంలోని అన్ని గ్రామాలలో తనిఖీ చేసి అనంతరం బహిరంగ సమావేశం నిర్వహించారు. కొన్ని గ్రామాలలో చిన్న చిన్న పొరపాట్లు జరగడంతో 25729 రూపాయలు రికవరీ పెట్టారని వారు వివరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కానాల జయచంద్రారెడ్డి, ఏపీ జుబేధా ఎంపీడీవో సుగుణ శ్రీ, జిల్లా విజిలెన్స్ అధికారి యోగా ఆంజనేయ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ విజయభాస్కర్, ఏపీవో డాక్టర్ వసంత్ కుమార్ ,ఎస్ ఆర్ పి భాస్కర్, ఈసీ ఇందిరా ప్రియాంక, ఎంపీటీసీలు, సర్పంచులు ,ఉపాధి కూలీలు, రైతులు, ఉపాధి సిబ్బంది, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పీలు, డిఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను పరామర్శించిన బి.జె.పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి



**ఖాజీపేట సూర్యవాస్తవం :** కడప పట్టణంలోని ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్న విద్యార్థులను శుక్రవారం రోజున బి.జె.పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు వివరాల్లో కెళితే గత కొద్దిరోజుల క్రితం మండల కేంద్రమైన ఖాజీపేట లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫుట్ పాయిజన్ జరిగి అస్వస్థతకు గురైన విద్యార్థులతో మాట్లాడి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు ఈ సందర్భంగా బి.జె.పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ రిమ్స్ ఆసుపత్రిలోని డాక్టర్లను విద్యార్థులకు మెరుగైన వైద్యం అం దించాలని వారు కోరారు అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో జరిగే తల్లిదండ్రుల సమావేశంలో వారు పాల్గొనాలని పాఠశాల వాతావరణాన్ని పరిశీలించడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు మళ్లీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను వారు కోరారు

## భూమిని దౌర్జన్యంగా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని గిరిజనులకు న్యాయం చేయాలి

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ డిమాండ్



**వీరబల్లి సూర్యవాస్తవం :** సాగులో ఉన్న గిరిజనుల భూమిని దౌర్జన్యంగా కబ్జా చేసి మామిడి చెట్లు నాటిన రాజగోపాల్ రెడ్డి పై చర్యలు తీసుకొని గిరిజనుల భూమిని గిరిజనులకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్ శుక్రవారం నాడు గిరిజన రైతులతో కలిసి భూమిని పరిశీలించి అనంతరం స్థానిక వీరబల్లిలోని డిప్యూటీ తాసిల్దార్‌కి బాధితులతో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వీరు మాట్లా డుతూ వీరబల్లి మండలం తాటి గుంట పల్లి గ్రామపంచాయతీ కొత్తపల్లి ఎరుకల కాలనీలో నివాస ముంటున్న సాలముని లక్ష్మీదేవి భర్త రమణయ్య లు 1732 సర్వేనెంబర్ లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని.. గత 30 సంవత్సరాలుగా వర్షాధార పంటలపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్న భూమిని... పక్క పొలంలో ఉన్నటువంటి దళిత మహిళ సిద్ధమ్మ దగ్గర ఆరు ఎకరాలు కొన్న రాజగోపాల్ రెడ్డి... కొనుక్కున్న భూమిలో మామిడి మొక్కలు నాటకుండా గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూమిలో దౌర్జన్యంగా మావిడి మొక్కలు నాటి వారిపై దౌర్జన్యం చేస్తూ నాకు రాజకీయ పలుకుబడి ఉందంటూ ఎవరికి చెబుతారు చెప్పుకోండి అంటూ వారి పైనే దౌర్జన్యం చేయడం సిగ్గుచేటని, కబ్జాకు గురి అయినటువంటి భూమిని గిరిజనులకు యధావిధిగా అప్పగించి గిరిజన బిడ్డలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.. గిరిజన మహిళ అయినటువంటి లక్ష్మీదేవికి ఆరు మంది పిల్లలు సంతానమనిచనిపోతే పూడ్చు కోవడానికి సెంటు స్థలం లేనటువంటి గిరిజన బిడ్డల రాజకీయ పలుకుబడితో కడుపుకొట్టాలను కోవడం దౌర్భాగ్యం అని తెలిపారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ వినతి పత్రం చదివిన తర్వాత బాధిత మహిళతో మాట్లాడి తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన రైతులు గిరిజన నాయకులు పాల్గొన్నారు

## సర్కాజీ షర్ఫుద్దీన్ సాహెబ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య సూర్య వాస్తవం :** రాయచోటికి చెందిన మత గురువు, సర్కాజీ షర్ఫుద్దీన్ సాహెబ్ ఇటీవల గుండె సంబంధిత జబ్బుకు చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలో మత గురువు షర్ఫుద్దీన్ సాహెబ్ ని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తో కలసి వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ,ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసు కున్నారు. త్వరితగతిన ఆరోగ్యవంతుడవ్వాలనిశ్రీకాంత్‌రెడ్డిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్ బాష , నియామత్ తదితరులు పాల్గొన్నారు.

# దేవతలకు ప్రీతికరం ఆషాఢమాసం

### నేటి నుండి ప్రారంభం కానున్న ఆషాఢమాసం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఆషాడమాసం ఈ పేరు వినగానే మొదటిగా ఈ మాసంలో శుభ ముహుర్తాలు వుండవని గుర్తుకు వస్తుంది. వివాహాది శుభకార్యాలను ఈ ఆషాఢమాసంలో నిర్వహించరు. కానీ ఈ ఆషాఢమాసంలో ఎక్కువగా దేవతలకు ప్రీతికరమైన మాసంగా పెద్దలు పేర్కొంటున్నారు. ఇందుకు ఆ ధారాలగానే గురుపౌర్ణిమ, భానుసప్తమి, తొలి ఏకాదశి, స్కంద పంచమి, కుమారషష్టి వంటి పర్వ దినాలు ఈ మాసంలో రావడమే.

**గురుపౌర్ణిమ :** గురుస్వరూపులైన దేవతా మూర్తులనుఆరాధించే రోజునే గురుపౌర్ణిమ అం టారు. ఈ గురుపౌర్ణమి పర్వదినం ఆషాఢమా సంలో వచ్చే పౌర్ణమి నాడు వస్తుంది. ఈ గురు పౌర్ణిమ రోజున గురుస్వరూపులైన దేవతామూ ర్తులైన సాయిబాబ, రాఘవేంద్ర స్వామి, త్రిమూర్తి స్వరూపమైన దత్తాత్రేయ స్వామి వారిని ఆరాధిస్తారు.

**భానుసప్తమి :** ఆషాడ మాసంలో వచ్చే సప్తమిని భాను సప్తమిగా పేర్కొంటారు. ఉత్తర దిశ నుండి దక్షిణ దిశకు ప్రయాణించే సూర్యభగవానుడు సరిగ్గా మధ్య భాగానికి చేరుకునే రోజున ఈభానుసప్తమి పర్వదినం వస్తుంది. ఈ రోజున పగలు, రాత్రి ఒక నిమిషం కూడా తేడా లేకుండా సరిసమానంగా వుంటాయి.

**తొలి ఏకాదశి :** ఆషాఢమాసంలో వచ్చే అత్యంత విశేషమైన పర్వదినం తొలి ఏకాదశి పర్వదినం. ఈ పర్వదినాన్నే శయనైక ఏకాదశి అంటారు. మానవులకు పగలు, రాత్రి సమయం వున్న మాదిరిగానే, దేవతలకు కూడా రాత్రి సమయం వుంటుందని, ఈ ఆషాడ శుద్ధ ఏకాదశి నాటి నుండి కార్తీక మాసంలో వచ్చే ఏకాదశి వరకు దేవతలంతా నిద్రావస్థలో వుంటారని పురాణాల ద్వారా తెలుస్తుంది. ఇందుకు ప్రతీక గానే ఈ తొలి ఏకాదశి పర్వదినం రోజు నుండే రాత్రి సమయం పెరుగుతూ వుంటుంది.

**కుమార షష్ఠి :** శివపుత్రులలో ఒకరైన సుబ్రమణ్య స్వామిని కుమారస్వామి, కార్తీకేయ స్వామి, మురగన్ స్వామి అని వివిధ పేర తో పిలుస్తారు. ఈ కుమార స్వామికి షష్ఠి తిథి అంటే ఎంతో ప్రీతికరం. సుబ్రమణ్యేశ్వర స్వామి వారికి 24 షష్ఠి తిథిలలో ప్రీతికరంగా పేర్కొనే కుమార షష్ఠి ఈ ఆషాడ మాసంలోనే వస్తుంది. ఆషాఢశుద్ధ షష్టి నాడు ఈ పర్వదినాన్ని నిర్వహిస్తారు. సుబ్రమణ్య స్వామివారిమూలవిరాట్టుకు ఈ కుమార షష్ఠి నాడు విశేషపూజలు నిర్వహిస్తారు. అంతేకాక తెలంగాణా బోనాలపండుగనుకూడాఈ మాసంలోనే నిర్వహిస్తారు. అదేవిధంగా పంటలను ప్రారంభిం చేందుకు కూడా రైతులు ఈ మాసంలోనే ప్రారంభిస్తారు.



**చౌడేశ్వరి అమ్మవారి జయంతి :** చౌడేశ్వరి అమ్మవారిజయంతిపర్వదినంకూడాఈ ఆషాఢ మాసం లోనే రావడం విశేషం. ఆషాడ అమావాస్య రోజునఅమ్మవారిజయంతిపర్వదినం నిర్వహిస్తారు.

## ఇరువురి అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌లో గుర్తుతెలియని వ్యక్తి (45) ఆర్.టి.పి.పి నందు మరణించగా ఆ మృతదేహాన్ని మార్చురీ నందు ఉంచగా, రెండు రోజులు గడిచిన ఎవరు రాకపోవడంతో ఆర్.టీ.పి.పి పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. అదేవిధంగా రాజుపాలెం మండలం గోపల్లె గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి భిక్షాటన చేస్తూ మరణించగా మరణించి 4రోజులు గడిచిన ఎవరు రాకపోవడంతో స్థానిక రాజుపాలెం పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగాఅంతిమసంస్కరణలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, అహమ్మద్ హుస్సేన్, సెక్రటరీ నరేంద్ర, పోలీసు సిబ్బంది చంద్ర నాయక్, కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, శ్రీరామ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# గూగుడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాల నిర్వాహణ కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలి



– ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాలు నిర్వహించాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, (సూర్య వాస్తవం) :** గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాల నిర్వాహణ కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నార్పల మండలంలోని గూగుడు గ్రామంలో వెలసిన శ్రీ కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుంచి 19వ తేదీ వరకు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, ఈ బ్రహ్మోత్సవాలకు మూడు రాష్ట్రాల నుంచి దాదాపు 4 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఇందుకోసం పకడ్బందీగా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాలను నిర్వహించాలని, ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిసామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా క్యూలైన్లు నిర్వహణ, ఇతర సేవ చేసేందుకు కోసం సేవాదళ్ పేరుతో బృందాన్ని తయారు చేయాలన్నారు. గ్రామంలో వీధుల్ని 100 మీటర్లకు ఒక సెక్టార్ చొప్పున మ్యాప్ చేయాలని, 24 గంటల్లోగా సెక్టార్ మ్యాపు సిద్ధం కావాలని, ప్రతి సెక్టార్ కి సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, అంగన్వాడీ వర్కర్, ఏఎన్ఎం, సిహెచ్ఓ, తదితర అధికారులు బృందాలుగా ఉండేలా ప్రణాళిక రూపొందించాలని, ఒక సెక్టార్ కి ఒక లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడా విద్యుత్, ఇతర వైర్లు వేలాడకుండా లైన్మెన్ లతో పరిశీలన చేయాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. చక్కెర ప్రసాదం ప్యాకింగ్ చేసి ఇచ్చేలా చర్యలు చేపట్టాలని, బస్సులు, ఇతర వాహనాలపై ఉత్సవాల పోస్టర్లు, ఫ్లెక్సీలు అతికించేలా చూడాలన్నారు. రోడ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని, ఫాగింగ్ పనులు చేపట్టాలన్నారు. అవసరమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని, ప్రతి సెక్టార్ లోనూ ఐఈసి పోస్టర్లు అతికించాలన్నారు. ప్రతిరోజు ఒక జిల్లా అధికారి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తాగునీటిని సిద్ధంగా ఉంచాలన్నారు. జాగ్రత్తగా భద్రతా చర్యలు చేపట్టాలని, ఎగ్జిబిషన్ ఏర్పాటులో ఫిట్నెస్ తనిఖీ చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం అత్యంత ముఖ్యమన్నారు. అనంతపురం, తాడిపత్రి, ధర్మవరం నుంచి 80 బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసీ ఆర్ఎం తెలియజేశారు. గ్రామంలో పార్కింగ్ పనులు తొలిగిన చేపట్టాలని, దేవాల యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి నిరంతరం మానిటర్ చేయాలన్నారు. అన్ని శాఖల అధికా రులు సమన్వయం చేసుకుని పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మో త్సవాల పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్





గ్రామంలో కాలినడకన పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి, కుళ్లాయిస్వామి దేవాలయాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, ఆర్డీఓ జి.వెంకటేష్, సర్పంచ్ రమణకుమారి, డిపిఓ ప్రభాకర్ రావు,డిఎంహెచ్ఓడా. ఈబి.దేవి,జిల్లాఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి, ఆలయ ఏఓ సాకేతపురం శోభ,ఎండోమెంట్అసిస్టెంట్కమిషనర్ ఆదిశేష నాయుడు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ రాముడు, ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్, ఎక్సైజ్ సీఐ జవహర్ బాబు, పిఆర్ డిఈ రసూల్, సిఐ శ్రీధర్, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు



రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

**కర్నూలు (సూర్య వాస్తవం) :** విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభి స్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజ రాపు రామ్మోహన్ నాయుడును మంత్రి టి.జి భరత్ కలిశారు. విజయవాడ నుండి కర్నూలు ఎయిర్పోర్టుకు విమాన సౌకర్యం కల్పించాలని, ముఖ్యంగా రాత్రి సమయంలో ఫ్లైట్ ల్యాండింగ్ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టి.జి భరత్ చెప్పారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. విజయవాడ నుండి కర్నూలుకు విమానసర్వీసులుత్వరలోనే ప్రారంభి స్తామని, ఏడాదిలోపు రాత్రి సమయాల్లో విమానాలు ల్యాండ్ అయ్యేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయిస్తానని కేంద్ర మంత్రి చెప్పార న్నారు. ఈ మేరకు పనులు ప్రారంభించాలని వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారన్నారు. కర్నూలుకు విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తే ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు పారిశ్రామిక వేత్తలు రాకపోకలు సాగిం చేందుకు సౌకర్యంగా ఉంటుందని టి.జి భరత్ పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పిస్తే ఇండస్ట్రియల్ జోన్లో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతారన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు టి.జి భరత్ తెలిపారు.

# లైసెన్స్ లేని బేకరీ - ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ

**చిత్తూరు సూర్య వాస్తవం:** చిత్తూరు నగరంలోని రామ్నగర్ కాలనీలో ఉన్న లైసెన్స్ లేని ఓ బేకరీని ఫుడ్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర తనిఖీ చేశారు. గత నెల 27వ తేదీన బాలసుబ్రమణ్యం అనే వ్యక్తి ఎగ్ ఫఫ్ తిని కుటుంబ సభ్యులు వాంతులు, విరేచనాలు చేసుకున్నారని ఫిర్యాదు చేశారన్నారు. అతని ఫిర్యాదు మేరకు బేకరీ తనిఖీ చేసి, శాంపిల్స్ తీశామన్నారు. ఈ బేకరీకి లైసెన్స్ కూడా లేదని, త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన ముక్కా వరలక్ష్మి



**రైల్వే కోడూరు సూర్య వాస్తవం :** రైల్వే కోడూరు నియోజక వర్గంలో ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు పంచాయతీ పరిధి పాపిరెడ్డి పల్లి పాణ్యం కు చెందిన వెంకటయ్య క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ హాస్పిటల్ ఖర్చులకు కూడా స్తోమత లేక వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి వెంటనే వారికి ఆర్థిక సహాయంగా 25 వేల రూపాయలు చెక్కును అందజేశారు. తెలుగుదేశం వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆయన సతీమణి పేరున ఉన్న క్యాన్సర్ హాస్పిటల్ నందు హైదరాబాదులోని బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో ఉచిత వైద్యం అందేలా చూస్తామని అని అన్నారు.

# రెస్కో ఉద్యోగులకు సామర్థ్య పరీక్ష నిర్వహణ



**కుప్పం సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉమ్మడి కూటమి నేతృత్వంలోతెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆ పార్టీ శ్రేణులు కుప్పం నియోజకవర్గ విద్యుత్ సంస్థ రెస్కోలో అక్రమ నియామకాల ద్వారా జరిగిన అవినీతిపై ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ద్వారా రెస్కోలో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని బహిరంగ ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోరావడంతో రెస్కో పాలకవర్గం రాజీనామా చేసింది. ఈ పరిణామాల మధ్య గతవారం రెస్కో అధ్యక్షులుగా జాయింట్ కలెక్టర్ పి .శ్రీనివాసులు బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఫిర్యాదుతో రెస్కోలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టారు. గతంలో రెస్కోలో 121 మంది ఉద్యోగాలు పొందారు. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆ పార్టీ నేతలు, వారి బంధువులు, అనుయాయులకు రెస్కోలో ఉద్యోగాలు కల్పించారని విమర్శలు వచ్చాయి. క్షేత్రస్థాయిలో పనిచేసే హెల్పర్లు లైన్మెన్లు అసిస్టెంట్ హెల్పర్ల నుంచి భారీ ఎత్తున ముడుపులు స్వీకరించి ఉద్యోగాలను కట్టబెట్టినట్లు తెలిసింది. ఈ అవినీతి, అక్రమ నియామకాలపై వేగవ ంతంగా విచారణ చేపట్టిన జెసి పి. శ్రీనివాసులు శుక్రవారం శాంతిపురం మండలంలోని రెస్కో కార్యాలయంలో గత ఐదేళ్లలో రెస్కోలో ఉద్యోగం పొందిన వారికి





సామర్థ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు ఆ సామర్థ్య పరీక్షలను వీడియో రూపంలో చిత్రీకరించాలని కూడా ఆదేశాలు జారీ చేశారు. దీంతో రెస్కో ఉద్యోగుల నేతృత్వంలో వారికి విద్యుత్ స్తంభాలను ఎక్కడం, బిల్లులు వసూలు చేసే పద్ధతి, లాంటి ఐదు అంశాలపై సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. గత ప్రభుత్వంలో రెస్కోలో 121 మంది అక్రమ పద్ధతిలో ఉద్యోగాలు పొందగా వారందరికీ ఈ సామర్థ్య పరీక్షలు నిర్వహించడం గమనార్హం. ఈ క్రమంలో ఎంతమంది అర్హత సాధించారు ఎంత మంది ఉద్యోగాలు కోల్పోతారన్న నివేదికను జెసికి సమర్పిస్తామనిసదరుసంస్థ ఉద్యోగులు మీడియాకు తెలిపారు. ఈ క్రమంలో చిన్న చిన్న గాయాలైన వారికి ఆరోగ్య సిబ్బంది ప్రథమ చికిత్స చేశారు.

# ఈనెల 10 వరకు మీడియా అక్రిడేషన్‌ల మార్పులు చేర్పుల కొరకు దరఖాస్తులు స్వీకరణ

**అనంతపురము సూర్యవాస్తవం :** జిల్లాలో 2023 – 24 రెండు సంవత్సరాలకు మంజూరు చేసిన మీడియా అక్రిడేషన్లలో మార్పులు చేర్పుల కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 10 వరకు అవకాశం కల్పించడం జరిగిందని ఐ.అండ్.పీఆర్ డిఐపీఆర్ఓ పి.గురుస్వామిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. అక్రిడేషన్ల మార్పులు చేర్పుల కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు నిమిత్తంwww.ipr.ap.gov.inవెబ్‌సైట్అందుబాటులో వుందని, జర్నలిస్టులు తమ వివరాలతోపాటు యాజమాన్యాల సిఫారసు లేఖ, అవసరమైన డాక్యుమెంట్లు పిడిఎఫ్ ఫార్మాట్ లో, అలాగే పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, దరఖాస్తుదారు సంతకం ఫోటో ఫార్మాట్ లో ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని, అనంతరం అప్ లోడ్ చేసిన డాక్యుమెంట్లు, డౌన్ లోడ్ చేసిన అప్లికేషన్, 2 పాస్ పోర్ట్ సైజ్‌ఫోటోలుజిల్లాసమాచారపౌరసంబంధాలఅధికారికార్యాలయం, అనంతపురమునందుఈనెల10వతేదీలోపుఅందజేయాలనిఆ ప్రకటనలో తెలియజేశారు.